## ఎన్సాన్‌పల్లిలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**సిద్దిపేట అర్బన్, మే 1, ప్రభాతవార్త :** పచ్చటి ఆకుల్లో భోజనం చేయ దం ఆరోగ్యంతోపాటు పర్యావరణానికి హితంగా ఉంటుందని జిల్లా పంచా యతీ అధికారి దేవకీదేవి అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో మోదుగు ఆకుల ద్వారా డ్వాక్రా మహిళలచే ఇస్త రాకులు తయారీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యా మ్నాయ వస్తువుల వినియోగంపైన అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ విని యోగం వల్ల ఆరోగ్యంపైనా, పర్యావరణంపైన ఎలాంటి దుష్పరిణామాలు ఉంటున్నాయో తెలియజేశారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషే ధం, ప్రత్యామా న్నయ వస్తువులను ఎలా వినియోగించుకోవాలి అనే విధానం పై క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘాల ద్వారా చేయడం వలన మార్కెటింగ్ చేసే అవకాశం, మహిళలకు ఉపాధి అవకాశాలను అదుకోవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ నియంత్రణ పద్దతులు పాటిస్తూ ఆరోగ్యం, పర్యావరణం కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, ఎస్‌బిఎం చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎటి బాబు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

10లో మార్కులు తక్కువని...

## విద్యార్థి పృథ్వీనాయక్ అదృశ్యం

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** మంగళవార విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపం చెందిన విద్యార్థి పృథ్వీ నాయక్ అదృశ్యమైన సంఘటన మండలంలోని అర్జున్ తండాలో చోటు చేసుకుంది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ వరప్రసాద్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన జటోత్ పృథ్వీనాయక్ (17) పెద్దపూర్‌లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 10లో విద్యను అందుకుని ఇటీవల వార్షిక పరీక్షలకు హాజరై పరీక్షలు రాశాడన్నారు. ఫలితాల్లో భాగంగా పృథ్వీనాయర్‌కు 8.7 జిపిఏ వచ్చిందని, మిగతా పిల్లలకు 9 జిపిఏ ఆపై వచ్చాయని మనస్థాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం మూడ గంటల సమయంలో ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయాడన్నారు. బుధవారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



ఈవీఎం గోదాంలో ఈవీఎం మిషన్ ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి

## ఈవిఎం మిషన్ చెకింగ్‌లను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి**

**దుబ్బాక/సిద్దిపేట రూరల్, మే 1, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల ప్ర క్రియలో భాగంగా బుధవారం దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గంలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, నియోజకవర్గంలోని అదనపు ప్రిసైడింగ్ అధికారులకు అంది స్తున్న శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి దుబ్బాక ఎఆర్ఓ, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి పరిశీలించారు. పాఠశాలలోని ఈవీఎం మిషన్ల స్ట్రాంగ్ రూం, మెటీరియల్ రూం, సీసీకెమెరా పుటేజి, కమీషనింగ్ రూంలను ఆయన పరిశీలించారు. అనంతరం సిద్దిపేట కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంలో జరుగుతున్న ఈవీఎం మిషన్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈవీఎం మిషన్లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఎఫ్ఎల్‌సీ హాల్‌లో ప్రత్యేక గుర్తింపు కార్డు, ఫోన్ బయట డిపాజిట్, డోర్ ఫ్రేమ్ మేటల్ డిటెక్టర్ ద్వారా పూర్తిగా పరిశీలించిన తర్వాతనే లోనికి పంపాలన్నారు. గోదాం చుట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈవీఎం మిషన్ చెకింగ్‌లను జాగ్రత్తగా అత్యంత పక డ్బందీగా నిర్వహించాలని టెక్నికల్ ఇంజనీర్ల బృందానికి సూచించారు. ప్రతిది ఈసీఐ నిబంధనల ప్రకారమే చేయాలన్నారు. అయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## చెక్‌పోస్టును పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎన్నికలపరిశీలకులు గోపాల్ జి తివారి

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** జహీరాబాద్-బీదర్ రోడ్డులోని మండ లంలోని హుసెల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును బుధ వారం ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి పరిశీలించారు. చెక్ పోస్టు గుండా వెళుతున్న వాహనాలు తనిఖీ చేస్తున్న తీరుపు ప్రత్యక్షం గా పరిశీలించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, అక్రమంగా మద్యం, డబ్బులు తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్‌డిఓ రాజు, ఇంచార్జి ఎంపిడిఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేటకు సిఎం రేవంత్‌రెడ్డి రాక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 2న సాయంత్రం 5 గంటలకు సిద్దిపేటకు విచ్చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను అయన బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రం లోని బిజెఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండు అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు, మహిళలు, యువకులు, రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అయన వెంట డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి. టిపిసిసి చేనేత విభాగం చైర్మన్, మాజీ ఎఎంసి చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు). చిట్టి దేవేందర్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, గంప మహేందర్‌రావు, గయాజుద్దీన్ తదితరులు ఉన్నారు. కాగా సిఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా సీపీ డా॥అనురాధ అధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

**-ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి**

**గుమ్మడిదల, మే 1 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లకు అతీతంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, జయప్రకాష్, గుమ్మడి దల ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, పంచాయితీ అధికారి సురేష్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న సమీర్ మాధవ్ కుర్కోటి

## ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్‌లో

# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

**సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, మే 1 ప్రభాతవార్త:** ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ఆర్డీవో కార్యాలయాలు, మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈ నెల 4 నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 14 వేల మంది పోస్టల్ బ్యాలెట్స్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని వివరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు, అలెర్ట్‌మెంట్ కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భం గా సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు విషయాన్ని సరైన అవగాహన తో ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. మెదక్ పార్ల మెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి తగు సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించే 13 బి, 13 సి, వర్స్ పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్ కరెక్ట్ గా ఉన్నాయా, లేదా అనేదాన్ని పరిశీలించారు. నియోజకవర్గానికి సంబంధించిన వారికి ఒక ఫెసిలి టేషన్ సెంటర్, ఇతర నియోజకవర్గం, జిల్లాలకు చెందిన ఉద్యోగులకు వేర్వేరుఫెసిలిటేషన్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, ఆయా కేంద్రాల్లో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియో గించుకుంటున్నారని చెప్పారు. దీనికి తోడు ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక ఆర్డీవో కార్యాలయాల్లో, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదివారం ఫెసిలిటేషన్ సెంటర్లు పనిచేస్తాయని, ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాసరావు, సంబంధిత తహశీలార్దు తదితరులు పాల్గొన్నారు.

**అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ పరిశీలన...**

కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్ నందు ఈసీఐనుండి అదనంగా స్వీకరించిన 1100 బ్యాలెట్ యూనిట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీ ఐఎల్ ఇంజనీర్లచే మొదటి ధశ చెకింగ్ న్విహించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించాల్సి న పరిస్థితి ఏర్పడటంతో ఎలక్షన్ కమీషన్ ఈసీఐ నుండి అదనంగా పంపిన 1100 బ్యాలెట్ యూనిట్లు జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్‌నకార్యాలయ ప్రాంగణంలోగల వేర్‌హౌస్ కేంద్రా నికి మంగళవారం రాత్రి చేరుకున్నాయి. ఎఫ్ఎల్‌సీ పూర్తయిన తరువాత రాండమైజేషన్ నిర్వహించి మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ హరిదీప్‌సింగ్, ఈసీఐఎల్ ఇంజనీర్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల పరిశీలకులను సన్మానిస్తున్న దృశ్యం

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు

**ఝరాసంగం, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేత ంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న గోపాల్ జి తివారిని ఆలయ అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా గోపాల్ జి తివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తివారికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

**కుప్పానగర్‌లో పోలింగ్ కేంద్రాల పరిశీలన...**

మండలంలోని కుప్పానగర్ గ్రామంలోని 4 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు బుధవారం పరిశీలించారు. కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యా లపై ఆరా తీశారు. ఓటర్ లిస్ట్‌లు, రిజిస్టర్‌లు, ఓటర్ స్లిప్‌ల పంపిణి గురించి బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్‌లకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా, కేంద్రం ఆవరణలో చల్లదనం కొరకు టెంట్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఆయా కార్యక్రమా ల్లో జహీరాబాద్ ఆర్‌డిఓ రాజు, ఇఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, సిఐలు,ఎస్ఐలు, తహసీల్దార్ సంజీవరావు, గిర్దవర్ రామారావులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా కొండల్‌రెడ్డి నియామకం

**మిరుదొడ్డి, మే 1, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన వై.కొండల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్‌గౌడ్ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన పార్టీ నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు : ఎస్పీ

**మెదక్ మున్సిపాలిటీ, మే 1 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ బాల స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## గజ్వేల్ కోర్టు ఆవరణలో కార్మిక దినోత్సవం

**గజ్వేల్ టౌన్, మే 1 (ప్రభాతవార్త):** మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వ ర్యంలో గజ్వేల్ కోర్టులో అంతర్జాతీయ కార్మిక దినోత్స వాన్ని బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సి పల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్స వం కార్మిక లోకం హక్కుగా సాధించిన సెలవు దినం అని , ప్రతి కార్మికుడి సంక్షేమం ముఖ్యమే అన్నారు. వారికంటూ కొన్ని హక్కులు ఉన్నా యని, నిర్దిష్ట పనివేళలు, శ్రమజీవుల హక్కుల గురించి అవగాహన కల్పించ డానికి, వారు రోజువారీగా చేసే కష్టాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్స వం మేడేగా పాటిస్తారని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు అశోక్‌రెడ్డి, వనం భాస్కర్, నర్సింహాచారి, శ్రీనివాస్, ఎల్లం, ప్రశాంత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో...**

గజ్వేల్ మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సిఐటియు కార్యాలయాల వద్ద, కార్మిక సంఘాల భవనాల వద్ద సిఐటియు జెండాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండ్ల స్వామి, రంగారెడ్డి, రవి, వెంకట చారి, ఐలయ్య, స్వామి, యాదగిరి, కుమార్, కనకయ్య, రమేష్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

## అక్రమార్కుల గుట్టు రట్టుచేసిన సిసియస్ పోలీసులు

**-15 కోట్ల విలువ చేసే ప్లాట్‌లు కాజేసినట్లు గుర్తింపు**

**-జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి**

**సంగారెడ్డి టౌన్, మే 1, ప్రభాతవార్త:** నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ పత్రాలు, నకిలీ ఓనర్, నకిలీ వంశస్తులను సృష్టించి కోట్ల విలువ చేసే ప్లాట్లను కొల్లగడుతున్న ముఠా గుట్టును సిసియస్ పోలీసులు రట్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్‌పి వివరించారు. నకలీ ఆధార్, పత్రాలను, ఓనర్లను, వంశస్తులను సృష్టిస్తూ అమాయక ప్రజల స్థలాలను కాజేస్తూ ఇబ్బందు లకు గురి చేస్తూ తప్పుడు మార్గంలో అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్న వారిని సిసియస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. గత నెల 20న అరెస్టు చేసిన నిందుతులు దుర్గా ప్రసాద్, సుబ్బారావు, రవి గౌడ్‌లు ముఠాగా ఏర్పడి అమీన్‌పూర్ పోలీసు ఠాణా పరిధిలోని అమీన్ పూర్, రామేశ్వరం బండా ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్‌లను గుర్తించి అక్రమ మార్గంలో పత్రాలు సృష్టించి అమాయకులకు 15 నుంచి 20 వరకు ప్లాట్లు విక్రయించి 15 కోట్ల వరకు అక్రమంగా డబ్బులు సంపా దించారన్నారు. అక్రమార్కులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ప్రజలు తగు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఏఎస్పి

**నాగల్‌గిద్ద, మే 1, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామ శివారు లోని చెక్‌పోస్టును బుధవారం ఏఎస్పీ సంజీవరావు డిఎస్‌పి వెంకట్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రికార్డులను ఏఎస్పి పరిశీలించిరు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకు చెక్‌పోస్టు వద్ద సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక ప్రాంతం నుంచి అక్రమంగా మద్యం, డబ్బులు సరఫరా కాకుండా చూడాలని ఆదేశించారు. చెక్‌పోస్టు గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని విధిగా తనిఖీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సిద్దిరాములు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఏఎస్పీ

## తాటిచెట్టుపై నుంచి వ్యక్తి మృతి

**కొల్చారం, మే1 ప్రభాతవార్త:** కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పొట్ట కూటి కోసం రోజు కూలీ పని చేసుకునే కొప్పుల రాములు తాటి ముంజల కోసం తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం ఉదయం జరిగింది. మృతుడికి భార్య లక్ష్మీ, కుమారుడు ప్రసాద్, ఒక కూతురు ఉంది. రాములు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మాజీ సర్పంచి లచ్చయ్య, ఆయన కుమారుడు పెద్ద సంజీవులు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వియ్యంకుల మృతి

**మనూర్, మే 1, ప్రభాతవార్త:** శుభకార్యానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో వియ్యంకులు మృతి చెందిన సంఘటన కర్ణాటకలోని బీదర్ పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఇరు కుటుంబాల కథనం ప్రకారం... మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ శిరూర్ సాయమ్మ భర్త శిరూర్ రాముగొండ (58), నాగల్‌గిద్ద మండలం పూసల్‌పాడ్ గ్రామానికి చెందిన బసవరాజ్ (56)లు వియ్యంకులు, బీదర్ పట్టణంలో ఓ శుభ కార్యాక్రమంలో పాల్గొనేందుకు ద్విచక్ర వాహనంపై బీదర్ పట్టణానికి వెళుతున్న క్రమంలో బీదర్ సమీపంలోని రింగ్ రోడ్డుపై వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో వియ్యంకులు రాముగొండ, బసవరాజ్‌లు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డారన్నారు. వియ్యంకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన దహనంలో మనూర్‌తో పాటు పూసల్‌పాడ్‌లో వ్యాపించడంతో రెండు గ్రామాల్లో విషాద చాయలు అలుముకున్నాయి. కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేస దర్యాప్తు చేస్తున్నారు.

## హల్దీ వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**వర్గల్, మే 1 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాచారం లక్ష్మీనృసింహ్మాస్వామి దేవాలయ సమీపంలో ఉన్న హల్దీవాగులో గుర్తుతెలియని వ్యక్తి శవమై తేలాడు. గౌరారం పోలీ సుల కథనం ప్రకారం... సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం హల్దీవాగులో బుధవారం గుర్తించినట్లు తెలిపారు. మృతుని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని తెలిపారు. మృతుని ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవని, అతని కుడి చేతికి ఎర్రటి ధారం ఉందని, ఎవరైనా గుర్తించినట్లయితే గౌరారం పోలీస్ స్టేషన్ నెం.8712667462, 87126673403 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## పంట పొలాల్లో చెలరేగిన మంటలు

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు పంట పొలాల్లో చెల రేగిన మంటలతో రైతన్నకు తీరని అన్యాయం జరిగింది. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం కొల్చారం గ్రామ శివారులోని కోతరుల చెరువు సమీపంలో జరిగింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలతో సుమారు 12 వరకు బోరు బావులకు సంబంధించిన మోటార్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. అలాగే వరి పంటను రైతులు ముందే కోయడంతో నష్టం తీవ్రత కాస్త తగ్గింది. చెలరేగిన మంటలు ఒక కిలోమీటర్ మేరకు విస్తరించడంతో రైతులు పంటలను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ఘటన రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది. అష్టకష్టాలు పడి వ్యవసాయం చేస్తున్న రనైతన్నకు ఈ తాజా ఘటన మరింత నష్టాలో ఊబిలోకి నెట్టింది.



పంట పొలాల్లో చెలరేగుతున్న మంటలు

# రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమానికి పెద్దపీట

**కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**జోగిపేట, మే 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభి వృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయటం జరుగుతుం దని, ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలలో ఐదింటిని అమలు చేయ టం జరిగిందని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం మం డల పరిధిలోని డాకూరులో దివంగత మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ జి.ఆర్.క్రిష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని అన్నారు. అయితే అనాలోచిత, ఆవేశపూరిత నిర్ణయాలతో పొరపాట్లు చేయొద్దని ఆయన యువతకు సూచించారు.

**షెట్కార్ గెలుపుకు గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేయాలి**

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపుకోసం పది రోజుల పాటు యువత, సీనియర్ నాయకులు సమన్వయం తో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, వంద రోజుల పాలనతో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు వివరించాలని మంత్రి దామోదర్ కార్యకర్తలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఈ పరిస్థితుల్లో షెట్కార్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. తమకే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయనే అతి నమ్మకంతో ఎక్కడా నిర్లక్ష్యం చేయొద్దని, ప్రతిరోజు ప్రజలను ఇంటింటి వెళ్లి కలవాలని, షెట్కాటర్‌ను ఎంపి గెలిపించాలని కోరారు. అభివృద్ధి విషయంలో అంతా తనదే బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

**నామినేటెడ్ పదవుల్లో యువతకూ ప్రాధాన్యం**

పార్టీకోసం గత పదేళ్లుగా అధికారం లేకున్నా ఏ మాత్రం అసంతృప్తికి లోనుకాకుండా తీవ్రంగా శ్రమిం చిన యువతకు రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి దామోదర్ పేర్కొన్నారు. సీనియర్లకు సరైన ప్రాధాన్యత ఇస్తూనే యువతకు అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. కొన్ని సందర్భాల్లో సీనియర్లే యువతను ప్రోత్స హించి వారు మరింత ఎదిగేలా అవకాశం ఇవ్వాలని అన్నారు. గ్రామంలో సర్పంచు నుంచి జిల్లా పరిషత్ వరకూ కాంగ్రెస్ హవా కొనసాగాల్సిందేనని, సీని యర్లు, జూనియర్ల మేళవింపుతో ముందుకు సాగు తామని అన్నారు. ఇకపోతే కాంగ్రెస్ జి.ఆర్.క్రిష్ణారెడ్డి కుటుంబానికి ఎప్పుడు వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్సాన్‌పల్లి పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జి.ఆర్.మధుసూధన్ రెడ్డి లతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

# నగరవ్యాప్తంగా ఘనంగా శ్రమజీవుల దినోత్సవం






పతాకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వైద్య శిబిరంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద మేడే జెండాను ఎగరవేస్తున్న ఏఐటీయుసి నేత నర్సింహ్మా





బోయిన్‌పల్లి అంబేద్కర్ చౌరస్తాలో మేడే జెండాను ఎగరవేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత తదితరులు, పండ్లు పంపిణీ చేస్తున్న రామకృష్ణగౌడ్, మేడే ఉత్సవాల్లో పాల్గొన్న ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ప్రతాప్






మేడే సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ నీలారెడ్డి, మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, మేడే వేడుకల్లో పాల్గొన్న విశాల్‌గౌడ్

### మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ..** కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్‌బి కాలనీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మేడే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్‌రావు, కృష్ణారెడ్డి, సాయిబాబాచౌదరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్..** అల్వాల్‌లో కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. జిహెచ్‌ఎంసి కార్యాలయం ప్రాంగణం వద్ద జరిగిన కార్మిక దినోత్సవంలో జిహెచ్‌ఎంసి, భవన నిర్మాణ, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాలు పంచుకున్నారు. ఎఐటియుసి ఇతర కార్మి క సంఘాలు తమ జెండాలు ఆవిష్కరించారు. టిజెఎస్ కార్యాలయం వద్ద జరిగిన ఉత్సవంలో పార్టీ జెండాను దయాకర్ ఎగుర వేశారు. మచ్చబొల్లారం సంజీవ్ రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన కార్మిక దినోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. మైనంపల్లితో పాటుగా కార్పొరేటర్ జితేందర్‌నాథ్, కాంగ్రెస్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు,

### కార్మికుల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలి : నర్సింహ్మా

**కంటోన్మెంట్..** కార్మికుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న మేడే అని ఏఐటీయుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, కంటోన్మెంట్ బోర్డు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.నర్సింహ్మా పిలుపునిచ్చారు. ప్రపపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద నిర్వహించిన మేడే జెండాను ఆ యన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడి నసాధించుకున్న చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి ఎన్.శ్రీగణేష్, కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్‌లతో పాటు కంటోన్మెంట్ బోర్డులోని వివిధ విభాగాఇల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లి చౌరస్తాలో మేడే జెండాను ఎగరవేసిన నివేదిత

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బోయిన్‌పల్లి అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన మేడే జెండాను కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్ధి నివేదిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల పరిష్కారానికి కృషి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి

**అడ్డగుట్ట..** శ్రమజీవుల కష్టానికి గుర్తింపు చమట చుక్క అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మేడేను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే కా్యంప్ కార్యాలయంలో నిర్వహించిన మేడే జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు మెరుగుపర్చేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్ధి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్ధి నివేదిత సాయన్న, బిఆర్ఎస్ నేతలు నంది కంటి శ్రీధర్, వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

### మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులకు పండ్ల పంపిణీ

**కెపిహెచ్‌బి కాలనీ..** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ యువనేత దొడ్ల రామకృష్ణాగౌడ్ స్థానిక నాయకులు అనిల్‌రెడ్డితో కలిసి కార్మిక సోదరులకు పండ్లను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో కష్టపడే ప్రతివారు కార్మికులేనని శ్రమించే ప్రతివారు శ్రామికులేనన్నారు. అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటూ పనిచేస్తున్న కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి శ్రీను స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### గూడ్స్ షెడ్ రోడ్‌లో ఘనంగా మేడే వేడుకలు..

**కెపిహెచ్‌బి కాలనీ..** మేడే సందర్భంగా కూకట్‌పల్లిలోని మూసాపేట్ గూడ్స్ రోడ్‌లో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసి అధ్యక్షులు కె.నరసింహ్ యాదవ్ మేడే సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, వేణు, సంతోష్‌కుమార్, రాజుకుమార్, టింకు, సంపత్, భాస్కర్, వీరన్న, బాబా, మస్తాన్, యాదగిరి పాల్గొన్నారు.

### ఎనమిది గంటలపనిదినంతోనే కార్మిక కుటుంబాలలో వెలుగు
### శ్రమశక్తి అవార్డు గ్రహీత, ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ప్రతాప్

**కుత్బుల్లాపూర్..** కార్మికుల పని సమయంతోపాటు ఇతర హక్కుల సాధనకోసం పోరాడి ప్రాణత్యాసం చేసిన ప్రతిఒక్కరూ కార్మికులకు చిరస్మరనీయులని రాష్ట్ర ఐఎన్‌టియుసి నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కె.ఎం.ప్రతాప్ అన్నారు. మేడే సందర్భంగా ఐడిపిఎల్, గాంధీనగర్‌లలోని అల్మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరంచారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అల్మెలో లిమిటెడ్ కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాంతారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రామచందర్, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కార్యనిర్వాహక కార్యదర్శి సురేశ్, కోశాధికారి జయన్న, రాజు, కుమార్, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొని కార్మికుల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

**నిజాంపేట్..** 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా నిజాంపేట్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద బుధవారం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే కార్మిక దినోత్సవం : ఎమ్మెల్యే వివేకానంద

**జీడిమెట్ల..** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వసుధ ఫార్మా కో లిమిటెడ్ నందు నిర్వహించిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని, జెండాను ఆవిష్కరించారు.

**పేట్ బషీరాబాద్..** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎస్‌వి కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఐడిఏ జీడిమెట్ల లో ఏఆర్‌లైఫ్ సైన్సెస్, యూనిట్ 2లో ఐఎన్‌టియూసీ జెండాను బుధవారం కార్మికుల యూనియన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు, యువనేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు.

### కార్మిక వేడుకల్లో పాల్గొన్న సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్

**నిజాంపేట్..** బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి ఎస్సీ కాలనీ ఇంద్రానగర్ మున్సిపల్ వార్డు ఆఫీస్ రాజీవ్‌గాంధీ నగర్‌లలో విస్తృతంగా జండా ఆవిష్కరణలు, ర్యాలీలో సిఐటియూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ పాల్గొని పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడుదారుల పాలకవర్గాల దోపిడీ దాడుల అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### విఎస్‌టి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం-విఎస్ఆర్

**చిక్కడపల్లి..** విఎస్‌టి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని విఎస్‌టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మేడే సందర్భాన్ని పురస్కరించుకుని బాగ్‌లింగంపల్లి విఎస్టీ యూనియన్ కార్యాలయంపై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం 35 మంది సీనియర్ కార్మికులను ఘనంగా సత్కరించి ప్రసంగించారు. విఎస్‌టి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కంపెనీ యాజమాన్యంతో రాజీలేని పోరాటాన్ని సాగిస్తామని అన్నారు. కార్మికులకు ఉత్తమమైన అగ్రిమెంట్‌ను చేయించే వరుసలోభాగంగా కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా అన్ని కార్యక్రమాలు చేపడుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.ప్రభాకర్, యూనియన్ ఆఫీస్‌బేరర్స్ బాబీ, నరేందర్‌గౌడ్, రవియాదవ్, రణధీర్‌రెడ్డి, రాములు, ఆతీక్ అహ్మద్, రాంరెడ్డి, శంకర్‌రావు, మధు, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



విఎస్‌టి కంపెనీ సీనియర్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి



రాణిగంజ్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం



**చిక్కడపల్లి..** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్ ఆధ్వర్యంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం టిఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబాయి, కోశాధికారి వై.జగదీశ్, టిడిపి సీనియర్ నేతలు ప్రసాద్, కంటెస్టెడ్ కార్పొరేటర్ చిత్ర, కార్యదర్శులు కనకరత్నం, బివి.సుబ్బారావు, పుణ్యకోటిశాస్త్రి, జోజినాయుడు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో మేడే వేడుకలు

**చిక్కడపల్లి..** బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘం నేత, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నేత బి.వెంకటస్వామి గౌడ్‌ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మేడు జరుపుకోవడానికి గల కారణాలను వెంకటస్వామిగౌడ్ వివరించారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, క్లబ్ పూర్వ ఉపాధ్యక్షుడు సంతోష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు నక్కకృష్ణగౌడ్, బొమ్మగాని శంకర్‌గౌడ్, గొడిశాల అబ్బయ్యగౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్ల..**మేడే సందర్భంగా చింతల నాగరాజు యూనియన్ అధ్యక్షులుగా ప్రాతినిథ్యం వహిస్తున్న అన్ని కంపెనీలలో బుధవారం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

## భారతదేశానికి దశ దిశ నిర్దేశకుడు బి.ఆర్.అంబేద్కర్

రవీంద్రభారతి, మే 1 ప్రభాతవార్త : పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలకోర్చి, అవమానాలు భరించి, విద్యార్జనే ధ్యేయంగా అత్యున్నత విద్యలను అభ్యసించి సమున్నస్థాయికి చేరుకొని ప్రపంచంలోకెల్లా గొప్ప మేధావుల్లో ఒకరిగా స్వతంత్ర భారతావనికి అద్భుత రాజ్యాంగాన్ని అందించిన దశ దిశ వికాస మార్గదర్శి డా. బి.ఆర్.అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్ అన్నారు. సమసమాజం, సమన్యాయం, సమానత్వం ధ్యేయంగా ఆయన రచించిన రాజ్యాంగంపట్ల సంపూర్ణ అవగాహన, హక్కులను తెలుసుకొని ఆచరించినాడే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళని స్పష్టం చేశారు. మెగాసిటీ నవకళావేదిక, మథర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ జి.శ్యాంప్రసాద్ విశిష్ట అతిథులు డి.ఎల్.పాండు, ప్రొఫెసర్ డి.కె.రెడ్డి, కె.ఈశ్వర్‌చారి, సంస్థ కార్యనిర్వహణ కార్యదర్శి రాఘవ, సాయినాథ్, రమణాచారి తదితరులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రకాసనంచేసి నివాళులర్పించి వివిధరంగాల్లో అత్యుత్తమ సేవలందిస్తున్న సుమారు 25మంది ప్రముఖులను సత్కరించి అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డుల ను ప్రదానంచేసి వారి సేవలను ప్రశంసిస్తూ ముమ్ముందు సమాజానికి మరింత సేవలందించాలని వారికి సూచించారు. సభ్యసమాజం ఫరిడవిల్లాలంటే అంబేద్కర్ సూచన బోధించు-సమీకరించు-పోరాడు, ఆశయాలను తప్పకుండా పాటించాలన్నారు.

## హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలి

సైఫాబాద్, మే 1 ప్రభాతవార్త: కార్మికులు తమ హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మేడేని పురస్కరించుకుని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్మికుల సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్ పరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేడేని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున కార్మిక వ్యతిరక విధానాలపై పోరాటాలను కొనసాగించాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలతోపాటు కార్మిక లోకం బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు రాములు, రాజేష్, కృష్ణమూర్తి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

### బిసిలకు రాజ్యాధికారం కోసం దేశవ్యాప్త పోరాటం : భూపాల్‌గౌడ్



తమ పార్టీ విధివిధానలతో కూడిన కరపత్రం ఆవిష్కరిస్తున్న భూపాల్‌గౌడ్, భద్ర తదితరులు

హైదరాబాద్, మే 1,ప్రభాతవార్త: బిసిలకు రాజ్యాధికారం కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్స్ సునామీపార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నాయని కానీ,పదవులు, సీట్లు మాత్రం ఇవ్వడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నా నేటికి బిసిలకు రాజకీయ ప్రాతినిథ్యం లేదన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో బిసిలకు ఏ మేరకు సీట్లు కేటాయించారో చెప్పాలన్నారు. బిసిలకు తగిన ప్రధాన్యతనిస్తున్నా మని చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం సైతం కులగణన చేయకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. దేశజనాభలో 52శాతానికి పైగా బిసిలు చైతన్యం కావాలని, అందుకు తమ పార్టీ వారికి అండగా నిలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బబిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పలువురు కార్యకర్తలును పార్టీకిలోకి కండువా కప్పి ఆహ్వానించారు.

## మహంకాళీ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



బేగంపేట మే 1,ప్రభాతవార్త : మహంకాళీ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ పరుశురాం మాట్లాడుతూ ఎన్నికల నేపధ్యంలో మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు,సీఆర్‌పీఎఫ్ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానిత వ్యక్తుల సమాచారం, వస్తువులు,నగదు తరలింపు విషయాలపై ప్రజలు మహంకాళీ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్స్‌పెక్టర్ పరుశురాం తెలియజేసారు.

### కల్లు దుకాణాలపై అక్రమ అరెస్టులు, పోలీసు దాడులు నిలుపుదల చేయకపోతే ఆందోళనలు

చిక్కడపల్లి, మే 1 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో కల్లు దుకాణాలపై అక్రమ అరెస్టులు, పోలీసు దాడులు ఆపడాన్ని నిలుపుదల చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ గౌడ సంఘాల జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం నేతలు వంగ సదానందం గౌడ్, నక్క కృష్ణగౌడ్, వేణుగోపాల్, బొమ్మగాని శంకర్‌గౌడ్, అబ్బయ్యగౌడ్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు అక్రమ అరెస్టులు, దాడులు ఆపాలని రాష్ట్ర డీజీపీ రవీగుప్తకు విజ్ఞప్తిచేశారు. అక్రమ అరెస్టుకు గౌడ సంఘం నేత బబ్బూరి బిక్షపతి గౌడ్ అక్రమ అరెస్టు అందుకు నిదర్శనమని అన్నారు. ఆబ్కారి శాఖకు సంబంధం లేకుండా పోలీసులు గీత వృత్తిదారులపై, కల్లుసొసైటీలపై దాడులు చేయడం పట్ల ఖండించారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే వివిధ రూపాల్లో ఆందోళనలు చేయాల్సి వస్తుందన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలోనూ అగ్రగామిగా నిలవాలి

### ట్రస్మా చైర్మెన్ పి.శివయ్య

కుత్బుల్లాపూర్, మే 1 ప్రభాతవార్త : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేందుకు నిరంతరం శ్రమించాలని కష్టంతో పాటు ఇష్టంతో చేస్తే ఏ పనైనా సాధ్యమని యూనిక్ స్కూల్ విద్యార్థులు నిరూపించారని ప్రైవేట్‌స్కూల్స్ చైర్మెన్ పి.శివయ్య అన్నారు. చింతల్ యూనిక్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమస్థానంలో వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యూనిక్‌స్కూల్ గత రెండున్నర దశాబ్దాలుగా చింతల్ పరిధిలో మంచి గుర్తింపు పొందిందన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలో తమ ప్రతిభను చాటి చెప్పడంతో ముందువరసలో ఉండటంపట్ల ఆయన అభినందించారు. యూనిక్‌స్కూల్ నిర్వాహకులు నాగ భూషణం మాట్లాడుతూ ప్రతివిద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ కనబ ర్చటం యూనిక్‌హైస్కూల్ పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయుల ప్రత్యేక శ్రద్దఅన్నారు. ఈసందర్భంగా పదికిపది ర్యాంకులు సాధించిన విద్యార్థులతోపాటు వందకి వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

### కళలకు, కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహం అందించిన వ్యక్తి రవీంద్రకుమార్

చిక్కడపల్లి, మే 1 ప్రభాతవార్త: కళలకు, కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహం అందిస్తూ అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్న వ్యక్తి రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం పూర్వ ఉపాధ్యక్షుడు మురుముళ్ళ రవీందర్‌కుమార్ అని బీసీ రాజ్యాధికార సమితి అధినేత దాసుసురేశ్ అన్నారు. తమిళనాడులోని హోసూరులో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసర్చ్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బీసీ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కూడా అయిన రవీందర్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. ఈ సందర్భంగా బుధవారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికారసమితి కేంద్ర కార్యాలయంలో రవీంద్రకుమార్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. రవీందర్‌కుమార్ ఐదుగురు ముఖ్య మంత్రుల వద్ద విశేషంగా సేవలందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వలస వచ్చిన కూలీలు, కార్మికులను కరోనా క్లిష్ట సమయంలో ఆదుకున్నారని, వారికి ఆహారపదార్థాలను ఉచితంగా అందించడమే కాకుండా వారు సొంత రాష్ట్రాలకు వెళ్ళడానికి అవసరమైన ప్రయాణ ఏర్పాటున్ల చేశారన్నారు. దివ్యాంగులకు సొంత ఖర్చులతో త్రిచక్ర వాహనాలను అందించారన్నారు.

## నాచారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నాచారంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ఏసీపీ చక్రపాణి, ఇన్స్‌పెక్టర్ నందీశ్వర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది

నాచారం, మే 1 ప్రభాతవార్త: ఎంపీ ఎన్నికల నేపథ్యంలో నాచారం పోలీసులు బుధవారం పిఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఇన్స్‌పెక్టర్ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాచకొండ సీపీ ఆదేశాల మేరకు తాము ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు తాము పూర్తి భద్రతను కల్పిస్తున్నామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లకు ఆత్మ విశ్వాసం పెంచేందుకు ఫ్లాగ్ నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర బలగాలతో పాటు ఎస్సైలు గంగాధర్ రెడ్డి, బి. కుమారస్వామి, బి.వెంకటయ్యతో పాటు సిబ్బంది కలిసి కార్తికేయనగర్, హెచ్‌ఎంటీ కాలనీ, బాబానగర్, విఎస్‌టీ కాలనీ,స్నేహపురి కాలనీ తధితర ప్రాంతాల్లో వారు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

### దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ హాస్పిటల్ ఆవరణలో మేడే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త: విద్యానగర్ దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ హాస్పిటల్ ఆవరణలో మేడే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్‌యూనియన్ అధ్యక్షుడు జి.రాం బాబుయాదవ్, ఉపాధ్యక్షుడు జి.రాజేశ్, బి.స్వామి, ప్రధాన కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పి.కృష్ణ, బి.నగేశ్, బిఆర్ఎస్ నాయకుడు జెడి.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగులకు పిఆర్‌సిలో 52 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలి



వైద్య ఆరోగ్య శాఖ పిఆర్‌సి కమిటి ఛైర్మన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న యూనియన్ నాయకులు

సైఫాబాద్, మే 1 ప్రభాతవార్త: వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల వేతనాల స్థిరీకరణపై పిఆర్సీ కమిటి ఛైర్మన్‌తో, సభ్యులతో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బుధవారం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఛైర్మన్‌కు వినతి పత్రాన్ని అందజేసి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు గత పిఆర్‌సిలో నోషనల్ ఇంక్రిమెంట్ పేరుతో 3 సంవత్సరాల వేతనాన్ని ఉద్యోగులు నష్టపోయారని, ఈ కనీసం ఈ పిఆర్‌సిలోనైనా 52 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి త్వరగా ప్రకటించాలని, అలాగే వైద్యఆరోగ్య ఉద్యోగులందరికి రిస్క్ అలవెన్స్ మంజూరు చేయాలని, ఆరోగ్యశ్రీ ఇంటెన్సివ్ అమౌంట్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు ఇవ్వడం లేదని వెంటనే ఇప్పించాలని నాయకులు కోరారు. అలాగే ఫారసీ , ల్యాబ్ టెక్నిషియన్‌లకు ఆప్తమిక్ అసిస్టెంట్‌తో సమానంగా ఫార్మసీ గ్రేడ్ 1 ల్యాబ్ టిక్నిషియన్ గ్రేడ్ 1లకు హెడ్ నర్సులతో సమానంగా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల్లో యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు వీరేశంబాబు, కారర్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నాయకులు అల్తాఫ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.


బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

## బిజెపి తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

**బెజ్జంకి, మే 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాచారం, రేగులపల్లి, తిమ్మాయిపల్లి, బెజ్జంకి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు అధ్వ ర్యంలో చేరగా వారికి పార్టీ జాతీయ కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కరివేద మహిపాల్‌రెడ్డి, బోయినపల్లి అనిల్‌రావు, మహేందర్, తూముల రమేష్, బండిపెల్లి సునీత, బొప్పెన అజయ్, వడ్లూరు సాయిలు, వడ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు హెల్త్‌కార్డులు అందించాలి

### బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్


జెండా ఆవిష్కరిస్తున్న నాయకుల దృశ్యం

**హుస్నాబాద్, మే 1, ప్రభాతవార్త :** కార్మికులందరికీ ప్రభుత్వం రూ. 50 లక్షల వరకు హెల్త్‌కార్డులు అందించాలని కార్మికుల గౌరవ అధ్యక్షులు, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడే సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలసి జెండాను ఆవిష్కరించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు లెబర్ చట్టాల ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని,వారి ఆరోగ్యం కోసం హెల్త్ కార్డులు,వారి పిల్లలకు ఉచితంగా విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు గడిపె సారయ్య,నాయకులు ప్రభాకర్,కోటి,ప్రశాంత్, వనకర్‌తో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**సిద్దిపేట రూరల్, మే 1, ప్రభాతవార్త:** నంగునూర్ మండలంలోని బద్దిపడగ,సిద్దన్నపేట,తిమ్మాయిపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్ ఆధ్వ ర్యంలో బుధవారం సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ సమక్షంలో అ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పూజల హరికృష్ణ కండువాలు కప్పి పార్టీ లోకి అహ్వానించారు. అలాగే నంగునూర్ మండల బిఎస్‌పి ఇంచార్జి రంగా ధం భాను, బిఎస్‌పి కార్యకర్తలు అ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారితో పాటు పార్టీ శ్రేణులు కైత రమేష్, చుక్క సతీష్‌కుమార్, పోతామైన రమేష్, ముక్కెర బాపరాజు, గంజి వెంకటేష్, అనంతరం సంపత్, దుర్గయ్య, కొమ్మరాజుల యాదగిరి, బీరకాయల ఐలయ్య, అకుల రామచంద్రం, రాజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

**డిసిసి అధ్యక్షుడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి....**

**కొండపాక, మే 1, ప్రభాతవార్త :** లకుడారం, కోలోనివంపు, కాకులగడ్డ కు చెందిన 6 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు చిక్కుడు సుధాకర్, తోడేటి భూమయ్య, లస్కర్ శ్రీను, కంకానాల కొండయ్య, కంకానాల కిష్టయ్య, ఈగ రాజు బుధవారం కాంగ్రెస్ పార్టీలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలకు అకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, బచ్చలి అండాలమ్మ, బచ్చలి అండాలమ్మ, కాస్గుల బాలేష్, కందూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న న్యాయమూర్తి తరణి

**దుబ్బాక, మే 1, ప్రభాతవార్త:** కార్మికుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగా హన ఎంతో అవసరమని దుబ్బాక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వేముగంటి తరణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా హబ్షీపూర్ గ్రామ శివారులోని శ్రీ లలిత పరమేశ్వరీ రైస్ మిల్లులో పని చేస్తున్న కార్మికులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో అమె పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. కార్మికులచే నిర్ణయిత సమయం వరకు మాత్రమే పని చేయించాలని యజమానులకు సూచించారు. పని చేసే చోట మహిళల కార్మికులపై వేధింపులు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై కార్మికులు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎస్ఐ గంగారాజు సూచించారు. కార్యక్రమంలో రైస్ మిల్లు యజమానులు చింత రాజు, నల్ల శ్రీనివాస్, పోలీసు, కోర్టు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మే డే పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట అర్బన్, మే 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో మే డే సందర్భంగా కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, సిరి చిల్డ్రన్ అసుపత్రి అధ్వర్యంలో విద్యార్థులకు, కార్మికుల పిల్లలకు బుధవారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహించిన నిర్వహకులకు, వైద్యులకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ సాయిరాం,అసుపత్రి ఎండి ఇమ్రాన్, బిఆర్ఎస్ నాయకులు బయ్యారం ఇస్తారి,పుట్ల దినేష్, అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీతం స్కాలర్ మృణాలీ పోత్ భరేకు పీహెచ్‌డీ

**పటాన్‌చెరు, మే 1,ప్రభాతవార్త :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదర బాద్‌లోని ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని మృణాలీ ఎస్ పోత్ భరే పీహెచ్‌డీ పట్టాకు అర్హతసాధించారు. పాలిహెర్బల్ ఎక్స్‌ట్రాక్ట్ యొక్క ముం దస్తు అంచనాలపై ఆమె అధ్యయనంచేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పిం చారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ బారిక్ బుధవారం ఈ విష యాన్ని వెల్లడించారు. ఈ పరిశోధనలో జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రభావాలను మూల్యాంకనం చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. పాలీ హెర్బల్ సారం విట్రో ఆక్సిడెంట్ చర్యను ప్రదర్శించిందన్నారు. యాంటీ-అల్జీమర్స్ ఎఫెక్ట్ మూల్యాంకనం సమయంలో చికిత్స చేయని సమూహంతో ట్రయల్స్‌లో గణనీయమైన మెరుగుదలతో పాలీ హెర్బల్ సారం చిత్త వైక ల్యాన్ని విజయవంతంగా తిప్పికొట్టిందని పరిశోధనలు సూచించినట్లు తెలి పారు. మృణాలి ఎస్ పోత్ భరే సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం హైదరబాద్ అదనపు ఉపకులపతి ప్రొ. డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీ వీఎస్ ఆర్ వర్మ, ఫార్మసీ జీ.శివకుమార్ తదితరులు అభినందించారు.

# కార్మికుల సమస్యలను పట్టించుకోని బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు

### బిఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



మాట్లాడుతున్న చంద్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ం, రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో కార్మికుల సమస్యలను పట్టించుకున్న పాపానపోలేదని బిఎన్ ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. మే డే సందర్భంగా సిద్దిపేటలో బుధవారం బిఎన్ కెఆర్ఎస్ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ శరభేశ్వర ఆలయం నుంచి బయలుదేరి పట్ట ణంలోని ప్రధాన వీధులగుండా కొండా మల్లయ్య గార్డెన్‌వరకు సాగింది. అనంతరం కార్మిక జెండాను ఆవిష్కరించి కొండా మల్లయ్య గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో స్వర్గీయ మాజీ సిఎం వైఎస్ఆర్ కార్మికుల సంక్షేమానికి 1996జీవో తీసుకొచ్చారని తెలిపారు. కార్మికులకు రూ.10 లక్షల బీమా, ఈఎస్ఐ సౌక ర్యంతోపాటు శాశ్వత లేబర్ కార్డును అందించాల న్నారు. కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదవ డానికి ప్రత్యేకంగా కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో బిఎన్‌ఆర్‌కెఎస్‌నాయకులు ప్రశాంత్, తోట్ల పర్శరాములు, ఉల్లగడ్డల రంగయ్య,వీరసత్యం, తోట్ల నర్సింలు, శ్రీనివాస్‌యాదగిరి పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన శ్రీరామ్ నర్సింలుకు పార్టీ కండువా కప్పుతున్న నర్సారెడ్డి

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**వర్గల్, మే 1 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరామ్ నర్సింలు ఆధ్వర్యంలో సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరి గిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి కాంగెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, మండల నాయకులు మోహన్, ప్రభు గౌడ్, ప్రవీణ్‌గౌడ్, గ్రామ నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్ రెడ్డి, గొడుగు అంజయ్య, ఎంపిటిసి జనార్దన్, కొండగల్ల గణేష్, సల్మాన్ హుస్సేన్, ప్రవీణ్, శ్యామ్, మన్నె నరేష్, సహదేవ్, శ్రీనివాస్, సాయి, భాస్కర్ పాల్గొన్నారు.

## 7వ తేదీవరకు ధరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి టౌన్, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీవరకు పాలిటెక్నిక్‌లో విద్యను ఆర్జించేందుకు ధరఖాస్తులు చేసుకోవచ్చని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శ్రీనివాసులు తెలిపారు. ధరఖాస్తులు చేసుకున్న వారికి మే 24న అర్హత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్ష రాసేం దుకు ఎస్‌సి, ఎస్‌టిలు రూపాయలు 250 రూపాయలు, ఇతరులు 5వందల రూపాయలు చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వివరించారు.

## అలయన్స్ జిల్లా ఆధ్వర్యంలో రెండు మజ్జిగ వితరణ కేంద్రాలు

**సిద్దిపేట అర్బన్, మే 1, ప్రభాతవార్త:** అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా అధ్వర్యంలో రెండు చోట్ల మజ్జిగ వితరణ కేంద్రాలను ప్రారంభించారు. బుధవారం భారత్‌నగర్ రమేష్ విగ్రహం మీ సేవ కార్యాలయం సమీపంలో స్ఫూర్తి క్లబ్ గౌరవాధ్యక్షులు కొండూరు వెంకటేశం అధ్వర్యంలో మజ్జిగ వితరణ కేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో బాటసారుల దాహర్తిని తీర్చడానికి మజ్జిగ వితరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. అలాగే వడదెబ్బ నివారణ మందులు పంపిణీ చేయడం జరగతుందన్నారు. కార్యక్రమం లో క్లబ్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలచంద్రం, అత్మరాములు, వైకుంఠం, కొండ వెంకటేశం,దాత జిల్లా రమేష్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**వర్గల్, మే 1 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ విద్యాసరస్వతీ ఆలయ అనుసంధాన దేవాలయమైన శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకం, లక్ష తులసి అర్చన, అలంకరణ, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : మాజీ ఎమ్మెల్యే


కార్యకర్తలకు సూచనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, మే 1, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామతీర్థం, ముద్దాపూర్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం అయి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని గడప గడపకు వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృ ద్ధికి ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కష్టాలు మొద లయ్యాయని విచారం వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని భారీ మెజార్టీతో పార్లమెంట్‌కు పంపాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు బాగాగౌడ్, ఆంటోని, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే కార్మిక రంగం అభివృద్ధి

**పటాన్‌చెరు, మే 1,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోనే కార్మికరంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతోపాటు, వేలాది పరిశ్రమలు స్థాపించి లక్షలాదిమందికి ఉద్యోగాలు అందించారని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని బీఆర్‌టియూ జెండాను ఆవిష్క రించారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు నియోజక వర్గ పరిధిలోని వేలాది మంది కార్మికులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శివశంకర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నర్రా బిక్షపతి, గూడెం మధుసుధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి సమస్య లేకుండా చూడాలి

### మిషన్ భగీరథ గ్రీడ్ ఈఈ కమలాకర్ అధికారులకు

**చిన్నశంకరంపేట, మే1,ప్రభాతవార్త:** గ్రామాలలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ గ్రీడ్ ఈఈ కమలాకర్ అధికారులకు సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నీటి పైపులైన్ పగిలిన వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. చిన్నశంకరంపేటలోని గాంధీనగర్ కాలని వాసులు నీళ్ల రాకపోవడంతో మెదక్-చేగుంట రహదారిపై నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిఖీలను వార్త వివరణ కోరగా పైపులైన్ పగలడం వల్లే నీళ్లు రాలేదని, వెంటనే మరమ్మత్తులు చేపట్టినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ సంపత్, డీఈ శ్రీనివాస్, ఏఈ తిరుమలేషన గౌడ్‌లు ఉన్నారు.


మాట్లాడుతున్న వడ్లకొండ రవీందర్

## కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుంది

**కొండపాక, మే 1, ప్రభాతవార్త :** కార్మికుల బాగు కోసం ఎన్నో చట్టాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ అన్నారు. మే డే కార్మిక దినోత్సవం సంద ర్భంగా బుధవారం మండల పరిధిలోని జప్తినాచారంలో భవన నిర్మాణరంగ కార్మిక సంఘం అధ్వర్యంలో జెండా ఎగురవేసి మే డేను ఘనంగా నిర్వ హించారు, భవన నిర్మాణ రంగం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంతో కలిసి అయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఉంటుందన్నారు. అంబేద్కర్ కార్మికుల సంక్షేమం కోసం పార్టీని ఏర్పాటు చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అన్ని రంగాల కార్మికులకు ఐఎన్‌టి యుసి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో యమ అనిల్, కారి ్మకులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల కోసం పోరాటం చేస్తా

### -మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**ములుగు, మే 1 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నిర్మాణం కోసం భూములను త్యాగం చేసిన భూనిర్వాసితులకు న్యాయం జరిగేందుకు పోరాటం చేస్తామని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ములుగు మండల పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడ్యాలలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో రేవంత్ రెడ్డిలు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన ఏ ఒక్క పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, ఇది ప్రజలు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జుబేర్, గణేష్‌గుప్త, లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సత్తయ్యచారి, శ్రీధర్‌రెడ్డి, అనిల్, రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బాపురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆరె సత్తయ్య పాల్గొన్నారు.

## గజ్వేల్‌కు గౌరవం తెచ్చింది కెసిఆరే : ఎంపిపి, జెడ్‌పిటిసి


మాట్లాడుతున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, మే 1 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడంతోపాటు గౌరవం తెచ్చింది మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ అని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం అన్నారు. బుధవారం మండల పరిధిలోని కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్ర వల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే జూన్ మాసానికి తెలం గాణ వచ్చి పది సంవత్సరాలు పూర్తవుతున్నా ఇంకా విభజన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, అవి సాధ్యం కావాలంటే బిఆర్ఎస్ ఎంపిలను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో జిల్లాలు ఎక్కువయ్యాయని, వాటిని తొల గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రజలకు చేసింది ఏమీలేదని, రూ.300 సిలిండర్‌ను రూ.వెయ్యి చేయడంతో పాటు పెట్రోల్ ధరలు పెంచారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాకలో చెల్లని వ్యక్తి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎలా చెల్లుతాడని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి దొందూ దొందేనని, మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాచారం మాజీ చైర్మన్ హరిపంతులు, నాయకులు సంతోష్‌రెడ్డి, వెంకటయ్య, రాము తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్‌నగర్‌లో మే డే వేడుకలు


శ్రీనివాస్‌నగర్ కాలనీలో మే డే వేడుకలు జరుపుకుంటున్న కార్మికులు

**రామచంద్రాపురం, మే 1, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధి లోని శ్రీనివాస్ నగర్ కాలనీ ఓం శాంతిలో బుధవార మే డే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి సిబ్బందిని ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొడదాం

### సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

**పటాన్‌చెరు, మే 1,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమైన కార్పొరేటికరణ విధానాలను తిప్పికొడదామని కార్మిక హక్కులను కాపాడు కుందామని సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమ వద్ద శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్కా రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మే డే అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం అర్పించి కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు ఈ రోజు నిస్సిగ్గుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్చివేస్తున్నదని విమర్శించారు. మేడే చిహ్నమైన 8 గంటల పని విధా నాన్ని సైతం మార్చి పనిగంటలకు పెంపుకు ద్వారాలు తెరచి పెట్టి శ్రమ దోపిడికి పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు, పి పాండురంగారెడ్డి, ఎమ్ మనోహర్, ఎ వీరారావు, హెచ్ వెంకట్‌రావు, సదాశివరెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.


కొమురవెల్లిలో కార్మిక జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం

## ఘనంగా మే డే ఉత్సవాలు

**బెజ్జంకి, మే 1, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అధ్వర్యంలో జెండా అవిష్కరించి కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని అయా గ్రామాల్లో హమాలీ కార్మికులు, భవన నిర్మాణ, అటో యూనియన్, గ్రామ పంచాయతీ కార్మికుల అధ్వర్యంలో కార్మిక దిన్సోవ వేడుకలను నిర్వహించి జెండాలను అవిష్కరించారు.

**కొమురవెల్లి మండలంలో...**

మండల పరిధిలోని ఐనాపూర్‌లో బుధవారం సిపిఎం అధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను అవిష్కరించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత ్వం కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తుందన్నారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. సీపీఎం కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తేలు ఇస్తారి, పుల్లంపల్లి సాయిలు, కానుగుల రాజు, దండు రవి, మెతుకు పుష్టయ్య, తేలు నర్సింలు, దండు బాలనర్సు, కనకయ్య, దండు ఎల్లయ్య, మెతుకు రమేష్, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**


వెలికట్టలో మే డే సందర్భంగా జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం

**కొండపాక, మే 1, ప్రభాతవార్త :** మే డే సందర్భంగా 138వ కార్మిక దినో త్సవాన్ని పురస్కరించుకొని సిపిఎం, సిఐటియు అధ్వర్యంలో కుకునూరు పల్లి, కొండపాక మండలాల్లో బుధవారం కొండపాక, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, దుద్దెడ, మర్పడ్గ, సిర్సనగండ్ల, రవీ ంద్రనగర్, తిమ్మారెడ్డిపల్లి, లకుడారం, మేదినిపూర్, మంగోల్, మాత్‌పల్లి, తిప్పారం, కుకునూరుపల్లి, కొండపాక, దర్గా తదితర గ్రామాల్లో జెండాలను ఎగురవేసి మే డేను ఘనంగా నిర్వహిం చారు. వెలికట్టలో సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య, బర్మకొమురయ్య జెండాలను ఎగురవేశారు. అంకిరెడ్డిపల్లిలో సిపిఎం నాయ కుడు రవీంద్రచారి జెండాను ఎగుర వేశారు. కార్యక్రమాల్లో ఎర్రబోయిన కనకయ్య, జాలిగామ ప్రభాకర్, కొమురవెల్లి కనకయ్య, ముడోజు కనకచారి, జగపతి నాగులు, పొట్టోల్ల నరహరి, పోశయ్య, ఐలయ్య, లింగయ్య, నర్సింలు, స్వామి, ప్రతాప్‌రెడ్డి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**


చాట్లపల్లిలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న హమాలీ సంఘం నాయకులు

**జగదేవ్‌పూర్, మే 1 (ప్రభాతవార్త):** మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని మునిగడప, చాట్లపల్లి, తీగుల్‌నర్సాపూర్ తదితర గ్రామాల్లో హమాలీ, భవన నిర్మాణ కార్మిక రంగాల, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాట్లపల్లి గ్రామంలో హమాలీ సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచుకొని మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, శ్రమజీవులు కష్టపడి పనిచేసి దేశానికి వెన్నెముకగా ఉండేవారే కార్మికులు అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బోగర్ల కొండయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘాల అధ్యక్షుడు చిలుముల నర్సింలు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగారి యాదగిరి, వివిధ కార్మిక సంఘాల నాయకులు బరిగె యాదయ్య, బరిగె నర్సింలు, బూమల్ల లింగం, లింగారి రామచంద్రం, ఇండ్ల యాదగిరి, బోగర్ల అశోక్, బండారి మల్లేశం, నవీన్, మల్లయ్య, దాసరి ఐలయ్య, బాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లు బాధితులకి అందజేత...

**హుస్నాబాద్, మే 1, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరెపల్లికి చెందిన దొంతనవేని సంతోష్,అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామానికి చెందిన లకావత్ మోహన్‌లు గతంలో సెల్‌ఫోన్‌నులు పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని అట్టి ఫిర్యాదును హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్‌కు అందించగా స్వీకరించిన ఎస్ఐ ఐఎంఈఐ నంబర్ ద్వార పోయిన సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకుని బుధవారం రోజున బాదితులకి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నా దొంగిలించబడినా వెంటనే సమాచారం అందిస్తే ఫోన్ దొరికే అవకాశాలు ఉన్నాయన్నారు.బాదితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుతో పాటు సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్లతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ పోర్టల్‌ను ఫోన్లు పోగొట్టుకున్న బాదితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులు సెకండ్ హైండ్ ఫోన్లు అమ్మితే కొనవద్దన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా తోటి మిత్రులు

**బెజ్జంకి, మే 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బోనగిరి బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తనతో ముంబాయిలో పనిచేసిన తోటి మిత్రులు బుధవారం బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి 50 కిలొల బియ్యం నిత్యావసరవస్తువులను అందజేశారు.

## ఎల్లమ్మ ఉత్సవాలలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీనివాస్‌రెడ్డి

**దుబ్బాక(అక్బర్‌పేట-భూంపల్లి), మే 1,ప్రభాతవార్త:** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డిని శాలువతో సత్కరించారు. కార్య క్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజబీంకర్ అశోక్, గ్రామ అధ్యక్షులు వెల్పుల యాదగిరి, ఎంపిటిసి మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర చారి, గుండ శంకర్, సోలిపేట ప్రసాద్‌రెడ్డి, వెల్పుల నాగరాజు, బాలమల్లు, మల్లేశం పాల్గొన్నారు.


ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి


అతిమ్యాల్‌లో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ అలివేలుమంగ

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**మనూర్, మే 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొన సాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపిడిఓ అలివేలుమంగ పరిశీలించారు. మండలంలోని అతిమ్యాల్, దుదిగొండ, ధన్వార్ తదితర గ్రామాల్లో ఉపాధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కూలీలు చేపదుతున్న పనుల ప్రదేశానికి ఎంపిడిఓ చేరుకుని వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ జగదీశ్వర తదిరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం



పదవీ విరమణ పొందిన ఆనంద్ దంపతులను సన్మానిస్తున్న అధికారులు

**సిర్గాపూర్, మే 1, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ సొందిన ఆనంద్ దంపతులను కార్యాలయ అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బుధవారం కార్యాయంలో ఏర్పాటు చేసిన అభినంద సభలో ఆనంద్ దంపతలును అధికారులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆనంద్ కార్యాయలంలో అందించిన సేవలను ఈ సంరద్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మల్సూర్, ఏఓ శశాంత్, ఏపిఓ బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే 8 గంటల పనిచట్టం

**-సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ**


జెండాను ఆవిష్కరిస్తు సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు పోతంశెట్టిపల్లి, అంసానిపల్లి, ఎనగండ్ల, సంగాయిపేట తదితర గ్రామాల్లో బుధవారం మే డే కార్మిక దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ ఎన్నో పోరాటల ఫలితంగా 8 గంటల పనిచట్టం, ఇతర కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. 8 గంటల పది దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులకు ద్రోహం చేసిందన్నారు. ఇది పెట్టుబడిదారులకు కొమ్ముకాయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల సత్తయ్య, హమాలీ కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా మాసకళ్యాణం

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో బుధవారం ఘనంగా మాస కళ్యాణం నిర్వహించారు. శ్రవణా నక్షత్ర యుక్త మాస కళ్యాణంలో భాగంగా మహిళలు ప్రతి నెల కళ్యాణోత్సవం శ్రీవెంకటేశ్వర దేవాలయంలో జరుపుతారు. ప్రతి సంవత్సరం నిర్వహించిన మాదిరిగానే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రామాయంపేటలో వేసవి ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభం


శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** రామాయంపేటలో వేసవి ఫుట్ బాల్ శిక్షణ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఫుట్బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని రామాయంపేట పట్టణంలో కొనసాగించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండర్ 12 అండర్ 14 అండర్ 17 వారికి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా బుధవారం ఉదయం రామాయంపేట కాలేజీ మైదానంలో శిక్షకుడు స్వామి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం జరిగింది. 20 మంది క్రీడాకారులు శిక్షణలో పాల్గొన్నారు. కోచ్ స్వామి క్రీడాకారులకు వ్యాయామం, నియంత్రణ సూట్ అవుట్ మొదలైన అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడను పరిపూర్ణంగా నేర్చుకొనుటకు ఎక్సర్‌సైజెస్, రన్నింగ్ బాలును తిప్పడం, తప్పించడం, గట్టిగా తన్నడంలాంటి వాటికోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. అలాగే క్రీడాకారులకు వివిధ అంశాల్లో వ్యాయామాలు నిర్వహించారు.

## ఒకటే లెక్క.. కేంద్రంలో కాంగ్రెస్ పక్క

**మెదక్ మున్సిపాలిటీ, మే 1 ప్రభాతవార్త:** 70 ఏళ్ల భారత దేశంలో పరిపాలన ఓ లెక్క, 9 ఏళ్ల మోడీ పరిపాలన ఓ లెక్క అని, దేశ జనాభా 142 కోట్లు ఉంటే, దేశం అప్పు 145 లక్షల కోట్లు చేసిన ఘనత మోడీకే దక్కిందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో ఆట్లాడుతూ ఈ అప్పంతా ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు.సంక్షేమ జరగలేదు, అభివృద్ధి జరగలేదు, ఉపాధి దొరకలేదు, విద్యా రంగం బాగుపడలేదన్నారు. వైద్య రంగం కుంటుపడిందని, ప్రజలకు ధరలు అందుబాటులో లేవని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారని. ప్రజలు పేదరికంలోకి నెట్టబడుతుంటే, మోడీ మిత్రులు మాత్రం ధనికులు అవుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ సారి ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రవి, అశోక్‌రెడ్డి, నాగిరెడ్డి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్

# ప్రయత్నం ఫలించింది.. విద్యార్థులు చదువుకు సై

**మండల విద్యాధికారి అంజయ్య**


విద్యార్థికి హాల్‌టికెట్ అందచేస్తున్న ఉపాధ్యాయుడు

**పుల్కల్, మే 1, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన 10వ తరగతి వార్షిక పరీక్షలకు (ఒకటి రెండు సబ్జెక్టులు) పలు కారణాలతో (పేదరికం, కుటుంబ సభ్యుల మృతి తదితర) గైర్హాజరైయిన విద్యార్థులు తిరిగి పరీక్షలకు హాజరయ్యేలా చేసిన ప్రయత్నం ఫలించబోతోందని మండల విద్యాధికారి డి.అంజయ్య ఆనందం వ్యక్తం చేశారు. చదువుతోనే ఏదైనా సాధ్యం అని విద్యార్థులతోపాటు కుటుంబ సభ్యులకు నచ్చచెప్పడంలో సఫలీకృతులమయ్యామన్నారు. ఇందుకు సంబంధించి ఎంఈఓ డి.అంజయ్య కథనం ప్రకారం...పుల్కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హరిజస్ రూప 10వ తరగతిలో విద్యను అందుకుని పరీక్షలకు హాజరుకావాల్సిన తరుణంలో తండ్రి మృతి చెందాడు. దీంతో సొంత గ్రామమైన సదాశివపేట మండలం మాలపాడు గ్రామంలో కూలీపనులు చేసుకుంటూ ఉండటాన్ని గమనించి చదువు వల్ల ప్రయోజనాలను విద్యార్థిని రూపకు, కుటుంబ సభ్యులకు వివరించి పరీక్షలకు హాజరయ్యేలా చేసి పరీక్షల్లో 5.7 పిజిఏ సాధించి చదువుపై ఆసక్తి పెంచుకుందన్నారు. అలాగే బస్వాపూర్ మోడల్ పాఠశాలలో చదువుకున్న రామావత్ నవీన తండ్రి మృతి చెందడంలో ఎస్ఎస్‌సి తెలుగు పరీక్ష రాయలేకపోయింది.గిరిజన తండాకు చేరుకుని చదువు విలువతెలియపర్చి మిగతా పరీక్షలకు హాజరయ్యేలా విద్యార్థిని, కుటుంబ సభ్యులను ఒప్పించి మిగతా పరీక్షలు రాసేలా చేశారు. జూన్ 3న జరిగే సప్లిమెంటరీ పరీక్షల్లో తెలుగు పరీక్ష రాయాలని సూచించడంతో విద్యార్థిని అందుకు సైఅంది. పుల్కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10లో చదువుకున్న నసిమా సుల్తానా కుటుంబ సభ్యుల కలహాలతో తండ్రి మరణించడంతో చదువువై ఇష్టంఉన్నా రెండు పరీక్షలకు హాజరు కాలేకపోయింది. హైదరాబాద్‌లో ఉంటున్నట్లు తెలుసుకున్న ఎంఈఓ అంజయ్య పుల్కల్ ఎస్ఐ సహకారంలో విద్యార్థిని కుటుంబసభ్యులతో మాట్లాడి విద్యార్థిని మిగతా పరీక్షలు రాసేలా చేశారు. పరీక్షలు రాయలేని సబ్జెక్టులను సప్లిమెంటరీలో పూర్తి చేసుకుని ఉన్నత చదువులు చదువుకుని ఉన్నతులుగా ఉండాలని అంజయ్య సూచించారు. విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకుండా సహకరించిన ఎస్ఐ, ప్రధానోపాధ్యాయులకు, అధికారులకు, తల్లి దండ్రులకు అంజయ్య ధన్యవాదలు తెలిపారు.

# కార్మికుల హక్కు సాధన డిబిఎఫ్ ప్రచారోద్యమం

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**


మాట్లాడుతున్న శంకర్

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 1, ప్రభాతవార్త :** కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతను విస్మరిస్తున్న మత తత్వ బిజెపిని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. డిబిఎఫ్ ఆధ్వర్యంలో 138వ మేడే కార్మిక దినోత్సవ సభను బుధవారం రామాయంపేటలోని శ్రీకర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మేడే పురస్కరించుకని ఉపాధి, గృహ, భవన తదితర అసంఘటిత కార్మికుల హక్కుల సాధన ప్రచారోద్యమాన్ని చేపట్టామన్నారు. శ్రమ చేద్దాం, శ్రమను గుర్తిద్దాం, శ్రమను గౌరవమిద్దామన్నారు. అసంఘటిత రంగ కార్మికులైన వ్యవసాయ, ఉపాధి, గృహ, భవన తదితర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వ విస్మరించిందన్నారు. పోరాడి సాధించున్న అనేక కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస, సమాన వేతనాలను అందించకుండా శ్రమ దోపిడికి పాల్పడుతున్నారన్నారు. పేదల ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి నిధులు తగ్గిస్తూ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. పట్టణ ప్రాంతాలలో సైతం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు అయిదు లక్షల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. కార్మికుల పని గంటల తగ్గింపు, కనీస వేతనాల అమలుకు, మహిళలకు ప్రసూతి సెలవులను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రవేశపెట్టారని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్న మనువాద బిజెపిని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాతూరి రాజు, గురుగుల శ్రీనివాస్, జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్, డిబిఎఫ్ మండల నాయకులు కల్వకుంట్ల చంద్రం, రాజు, రాయిలాపూర్ సత్యం, రాయిన్‌పల్లి నర్సింలు, వివిధ సంఘాల నాయకులు సాగర్, సురేష్, ఆనందరావు, ఇసాక్, సిద్దరాములు,తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు.

## అందరి సహకారంతో మోదీ సభ విజయవంతం

**టేక్మాల్, మే, 1 ప్రభాతవార్త:** జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ప్రచారం నిమిత్తం అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగా ప్రధాని నరేంద్ర మోదీ సభ అందరి సహకారంతో విజయవంతం అయిందని జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ అన్నారు. బుధవారం టేక్మాల్ మండల పరిధిలోని పల్వంచ శివారులో గల బిజెపి పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం అవినీతి రహిత పాలన నడిపి ఘనత ప్రధాని మోదీదేనన్నారు. మారో మారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పాలన చేపట్టడం ఖాయమైందని జోస్యం చెప్పారు. ఆయన పరిపాలనకు నచ్చి ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జనం భారీగా తరలి వచ్చారన్నారు. సభను విజయవంతం చేసిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేసిన అవినీతి అందరికి తెలుసు అన్నారు.మచ్చ లేని మహా నాయకుడు మోధీ అన్నారు. ఆయన పాలనే ప్రజలు కొరుకుంటురన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మురలీయాదవ్,సుధాకర్‌లతో పాటు తదితరులున్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

సిర్గాపూర్, మే 1, ప్రభాతవార్త: మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన సూర్యకాంత్ కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ ప్రధానం కార్యక్రమానికి చేరుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలను సూర్యకాంత్ సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాశీనాథ్ సేట్, బాలిరెడ్డి, నర్సారెడ్డి, సుభాష్ పాటిల్, శివాజీ పాటిల్, విఠల్‌రెడ్డి, జగదీష్, హన్మంతు, రామారావు, బి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంగ్రామ్, బాబు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**మనూర్, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్ దిగంబర్‌రెడ్డిలు తెలిపారు. మండల కేంద్రమైన మనూర్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9 గంటలకు కార్యకర్తల సమావేశం ప్రారంభం అవుతుందని, సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపి అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలు హాజరవుతున్నారు. కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు.

## అసంబద్ధమైన సిపిఎస్‌ను రద్దు చేయాలి:

**టిఎస్ యుటిఎఫ్**

**సంగారెడ్డి టౌన్, మే 1, ప్రభాతవార్త:**

మే డేను సందర్భంగా బుధవారం టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో అరుణ పథాకం ఆవిష్కరించి మే డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఎస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. అసంబద్ధమైన సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ పథకంను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, కోశాధికారిపి శ్రీనివాసరావు,కార్యదర్శి బి సాయి తేజ, జిల్లా కమిటి సభ్యులు ఆర్ శాంప్రసాద్, యం విజయానంద్, బి కిష్టయ్య, జి ప్రభాకర్, ఎం జ్యోతి, బి అశోక్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.


న్యాల్‌కల్‌లో మే డేను జరుపుకుంటున్న కార్మికులు

## న్యాల్‌కల్‌లో ఘనంగా మేడే వేడుకలు

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** న్యాల్‌కల్‌లో బుధవారం మే డే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**బొడ్మట్‌పల్లిలో...**

**టేక్మాల్, మే,1 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో టేక్మాల్ మండల తాపీ మేస్త్రీల సంఘం, టేక్మాల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జండను ఎగుర వేశారు. ఇందులో నాయకులు వీరప్ప, అవినాష్, భాస్కర్, పెంటయ్య, సదానందం లక్ష్మయ్య, సాయిలు, ఆశయ్య లాలు, అరవింద్,బాలయ్య, సాగర్, యాదమ్మ, దుర్గమ్మలతో పాటు తదితరులున్నారు.

## మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం**

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** మే డే స్ఫూర్తితో హక్కుల సాధన కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. మే డేను పురస్కరించుకుని బుధవారం జహీరాబాద్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో మల్లేశం పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి గద్దె దించాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, ఆయా యూనియన్ల నాయకులు, కార్మికులు నర్సయ్య, సందీప్‌రెడ్డి, నరేష్, గణేష్, యశోద, ఎల్లప్ప, బక్కన్న, పవన్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్లేశం

# బలహీన వర్గాలకు బద్ధ శత్రువు బిజెపి : మాజీ ఎమ్మెల్సీ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**నారాయణఖేడ్, మే 1 ప్రభాతవార్త:** బీజేపీ బలహీన వర్గాలకు బద్ధ శత్రువని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. బుధవారం నారాయణ ఖేడ్ పట్టణంలోని మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్ నివాస గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో ఎస్సీ,ఎస్టీలపై దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బీజేపీ అభ్యర్థి బీబీ పటేల్ పది సంవత్సరాల కాలంలో ఏడు నియోజకవర్గాలో ఎంత అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ హయాంలోనే నేషనల్ హైవే మంజూరైందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బిహెచ్ఇఎల్, ఢిఫెన్స్ తదితర పెద్ద పెద్ద కంపెనీలు ఇందిరమ్మ హయాంలోనే తెలంగాణకు వచ్చాయని తెలిపారు. బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను తొలగిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజమని రాములునాయక్ ప్రశ్నించారు. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ రూ.2 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికంగా పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అంచెలంచెలుగా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్‌శెట్కార్, ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డాక్టరు గిరిజా శెట్కార్, మనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు, నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గైని సాయిలు, గోవింద్‌యాదవ్, సురేష్ పాల్గొన్నారు.


పాపన్నపేటలో మే డే ఉత్సవాలను జరుపుకుంటున్న కార్మికులు

## ఘనంగా మే డే వేడుకలు

**పాపన్నపేట, మే 1, ప్రభాతవార్త:** శ్రమ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని, ప్రతి కార్మికుడికి భీమా సౌకర్యం కల్పించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షులు టేక్మాల్ సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం మే మేను పురష్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేటలో ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద బిఆర్టియు జెండాను కార్మికులతో కలిసి టేక్మాల్ సాయిలు అవిష్కరించారు. సందర్భంగా సాయిలు మాట్లాడుతూ హమాలీలు బియ్యంలో డంగ్, అన్ లోడింగ్ చేస్తే క్వింటాలుకు రూ. 26 చెల్లిస్తోందని, రూ. 26 నుంచి 40 రూపాయలకు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో హమాలి సంఘం మండల అధ్యక్షులు ఎల్లూర విఠల్, కార్మికులు శివరాజ్, అశోక్, బి లక్ష్మణ్, విఠల్, ఆంజనేయులు, పి లక్ష్మణ్, సారా సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో...**


చౌటకూరులో మే డేను జరుపుకుంటున్న కార్మికులు

**చౌటకూరు, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం మేడేను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర ఏ నాగభూషణం మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్య పోరాటంతో వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన రోజునే మే డేగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. కార్మికలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెంటయ్య నాయక్‌ర బేతయ్య, సత్తయ్య, కృష్ణ, గణేష్, మైపాల్, సరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**


జెండాను ఆవిష్కరిస్తున్న హమాలీ యూనియన్ సంఘం సభ్యులు

**చిన్నశంకరంపేట, మే 1,ప్రభాతవార్త:** మేడేను పురస్కరించుకోని చిన్న శంకరంపేటలోని పారిశ్రామికవాడ, ఖాజాపూర్,కామారం,మిర్జాపల్లి శివారులలోని పరిశ్రమ కార్మికులు ఘనంగా మేడే వేడుకలను జరుపుకున్నారు. హమాలీ యూనియన్ సభ్యులు జండాను ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కార్మిక, హమాలీ యూనియన్ సభ్యులు పాల్గోన్నారు.

**రామాయంపేటలో...**


తాపీ మేస్త్రీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 1, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో 138వ మేడే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం హనుమాన్ తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో భాగంగా సంఘం గౌరవ అధ్యక్షుడు మర్కు దత్తు సగర తాపీ మేస్త్రీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఏకంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సారుగు సిద్దరాములు, ప్రధాన కార్యదర్శి శ్రీను, కార్యదర్శి దేశాయిపేట రవి, కోశాధికారి వెంకటేశ్, సభ్యులు దేశాయిపేట రమేష్, మాసుల స్వామి, వీర సాయిలు, మర్కు కిష్టయ్య పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, మే1 ప్రభాతవార్త:** పాలకుల నిర్లక్ష్యంతో నేటికి పూర్తిస్థాయిలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. బుధవారం కొల్చారంలో 138వ మే డే ఉత్సవాలను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బస్టాండ్ ఆవరణలో కార్మికులతోకలిసి నర్సమ్మ జెండానుఆవిష్కరించారు.అనంతరం నర్సమ్మ మాట్లాడుతూ గత 138 సంవత్సరాల నుండి మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్కూరి సత్తయ్య పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, మే 1, ప్రభాతవార్త:** మే డే స్ఫూర్తితో కనీసవేతనం వచ్చేవరకూ పోరాడాల్సిన అవసరముందని సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. బుధవారం మేడే సందర్భంగా పలుచోట్ల యూనియన్ జెండా అవిష్కరణ చేశారు. కార్మికుల పోరాట స్ఫూర్తితోనే పద్దెనిమిది గంటల పని నుంచి ఎనిమిది గంటలు సాధించగలిగామని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పలు హక్కులను బిజెపి ప్రభుత్వం రద్దు చేసే ప్రయత్నంలో ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకూ కార్మికులు అంతా ఐక్యంగా ఉండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి పలువురు సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్ టౌన్, మే 1, ప్రభాతవార్త:** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుదవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసి, సివిల్ సప్లై గోదాంల వద్ద 138వ మే డే వేడుకలను ఏఐటీయూసి జండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు చిరంజీవి, సిపిఐ నాయకులు ఆనంద్‌లు మాట్లాడుతూ 1925లో ఏఐటీయూసి ఏర్పాటైందని, నాటి నుంచి ప్రజా,కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ వస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భజనలకే పరిమితం అయిందని, ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని మండిపడ్డారు. మత ఘర్షణలకే బిజెపి అధిక ప్రాధాన్యత ఇస్తోందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ఆసుపత్రి యూనియన్ అధ్యక్షులు శంకర్ శ్రీనివాస్, నరసమ్మ, బాలమణి, అశోక్, బాగయ్య, సత్తయ్య, సాయిలు, సంగమేశ్వర్, ఆర్టీసి యూనియన్ అధ్యక్షులు రాజు కృష్ణ, ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కిష్టాపూర్ గ్రామ కార్యవర్గ సభ్యుల ఎన్నికల

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మహిపాల్, కార్యదర్శులుగా సుధాకర్, మల్లేశం, ప్రభాకర్, కిరణ్, కోశాధికారిగా మహేష్, మహిళా కార్యదర్శిగా సత్తమ్మలను ఎన్నుకున్నారు.